క్రీడల్లో రాణించాలి : మేయర్

జేఎన్ఎస్‌లో సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలు ప్రారంభం

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 17: క్రీడల్లో రాణించాలని మేయర్ గుండు సుధారాణి అన్నారు. హనుమకొండ జేఎన్ఎస్‌లో సీఎం కప్-2024 జిల్లాస్థాయి పోటీలను ముఖ్యఅతిథులుగా మేయర్‌తోపాటు ఇన్‌చార్జి కలెక్టర్ సత్యశారద, మున్సిపల్ కమిషనర్ అశ్వినీతానాజీ వాకడే, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా పాల్గొని పోటీలను ప్రారంభించారు. మేయర్ మాట్లాడుతూ క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్‌ఖాన్, జిల్లా యువజన క్రీడాధికారి గుగులోత్ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

జేఎన్ఎస్‌లో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న సీపీ అంబర్ కిషోర్‌ఝా, ఇన్‌చార్జి కలెక్టర్ సత్యశారద

వాట్సాప్‌లోనూ ఫిర్యాదు చేయవచ్చు

డాక్టర్ పల్లెపాడు దామోదర్

నయీంనగర్, డిసెంబర్ 17: వినియోగదారుల కమిషన్‌కు వాట్సాప్‌లోనూ ఫిర్యాదు చేయవచ్చని ఆల్ ఇండియా కన్స్యూమర్ కౌన్సిల్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. మంగళవారం ఎక్సైజ్‌కాలనీలో వినియోగదారుల సలహా సంఘం ఆధ్వర్యంలో చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 24న జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా బుధవారం నుంచి దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వస్తువులను ఎమ్మార్పీ కంటే ఎక్కువకు విక్రయించినా, నాసిరకం ఉత్పత్తులు అంటగట్టినా.. వినియోగదారులు కమిషన్‌కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఇందుకోసం కేంద్ర వినియోగదారుల మంత్రిత్వ శాఖ వాట్సాప్ సేవలను తీసుకువచ్చిందని పేర్కొన్నారు. వాట్సాప్ నంబర్ 8800001915కు హాయ్ అని మెసేజ్ పంపి, వచ్చిన సూచనల ప్రకారం వివరాలు నమోదు చేయాలని సూచించారు. న్యాయవాది మల్యాల మనోహర్‌రావు, సంఘం సభ్యులు కవిరాజ్, ఇందిర, జ్యోత్స్న, సతీశ్, నరేశ్, మంజుల పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న దామోదర్

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

కాజీపేట, డిసెంబర్ 17: మున్సిపల్ పారిశుధ్య కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు నెలకు రూ.26వేల కనీస వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఉప్పలయ్య డిమాండ్ చేశారు. కాజీపేట పట్టణంలో మంగళవారం తెల్లవారుజామున మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్య కార్మికులతో సీఐటీయూ మండల కార్యదర్శి ఎర్ర నరేశ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ పీపీ కిట్స్, చెప్పులు, నూనెలు, సబ్బులు, రక్షణ పరికరాలు అందజేయాలన్నారు. యూనిఫామ్ కుట్టుకూలీ డబ్బులు చెల్లించాలన్నారు. మేడారం జాతరలో పనిచేసిన కార్మికులకు వెంటనే డబ్బులు చెల్లించాలన్నారు. మున్సిపల్ పారిశుధ్య సమస్యల పరిష్కారం కోసం ఈనెల 17న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు అరికిళ్ల వెంకన్న, సుశీల్, రవీందర్, అనుదీప్, మంద అనిల్, సుధాకర్, భాస్కర్ పాల్గొన్నారు.

మెనూ అమలులో సమస్యలను తొలగించాలి

హనుమకొండ, డిసెంబర్ 17: సంక్షేమ వసతి గృహాల్లో కొత్త మెనూ అమలులో సమస్యలను తొలగించాలని కోరుతూ హనుమకొండ జిల్లా టీఎన్జీవోలు యూనియన్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఇన్‌చార్జి కలెక్టర్ సత్యశారదా దేవికి వినతిపత్రం అందజేశారు. జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేశ్, కేంద్ర సంఘం నేతలు శ్యామ్‌సుందర్, రాము నాయక్, హాస్టల్ వార్డెన్ల ఫోరం అధ్యక్షుడు కృష్ణ, కార్యదర్శి శంకరయ్య, జిల్లా నేతలు రజిత, దుర్గయ్య, భరత్, ప్రణయ్, పృథ్వీ, సుధాకర్ పాల్గొన్నారు.

ఇన్‌చార్జి కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న టీఎన్జీవోలు

టీఆర్పీఎస్ రాష్ట్ర కమిటీలో శాయంపేటకు పెద్దపీట

శాయంపేట, డిసెంబర్ 17: తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం (టీఆర్ పీఎస్) రాష్ట్ర కమిటీలో మండలానికి పెద్ద పీట దక్కింది. రాష్ట్ర పద్మశాలి భవన నిర్మాణ ఇన్‌చార్జిగా శాయంపేటకు చెందిన బాసాని చంద్రప్రకాశ్, రాష్ట్ర కార్యదర్శులుగా కందగట్ల రవి, కొప్పులకు చెందిన సామల మధుసూదన్, రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీలుగా పెద్దకోడెపాకకు చెందిన వావిలాల వేణుగోపాల్, గట్లకానిపర్తికి చెందిన గుర్రం అశోక్ నియమితులయ్యారు. ఈమేరకు మంగళవారం హైదరాబాద్ హరిహర కళాభవన్‌లో రాష్ట్ర అధ్యక్షుడిగా వల్లకటి రాజ్‌కుమార్‌తోపాటు కార్యవర్గం ప్రమాణస్వీకారం చేశారు.



రాష్ట్ర కమిటీలో ఎన్నికైన పద్మశాలీ నాయకులు

విద్యార్థుల ఘర్షణపై విచారణ

దామెర, డిసెంబర్ 17: దామెర క్రాస్‌రోడ్డులోని గిరిజన సంక్షేమ ఆశ్రమ (బాలుర) పాఠశాలలో విద్యార్థుల ఘర్షణ, ఉపాధ్యాయుల మధ్య విభేదాలపై వార్తలు రావడంతో మంగళవారం జిల్లా అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రూపాదేవి విచారణ చేపట్టారు. గొడవలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల మధ్య సమన్వయం కొరవడిందని గుర్తించినట్లు పేర్కొన్నారు. పూర్తి విచారణ తర్వాత జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని తెలిపారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సదర్‌లాల్, సమ్మయ్యరాథోడ్, ఎంఈవో రాజేష్‌కుమార్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

కాంగ్రెస్‌ది రైతు వ్యతిరేక ప్రభుత్వం

- లగచర్ల రైతుల అరెస్ట్ సిగ్గుచేటు
- వారిపై కేసులను వెంటనే ఎత్తివేయాలి
- కేసీఆర్ పాలనలో రైతు సంక్షేమ పథకాల అమలు
- బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాలకు వినతులు

హనుమకొండ, డిసెంబర్ 17: లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, థర్డ్ డిగ్రీ ప్రయోగించి, బేడీలు వేసి, జైళ్లలో నిర్బంధించిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ విధానాలపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు నిరసన తెలిపారు. అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు సమర్పించారు. హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేకి అని విమర్శించారు. రైతన్నలపై అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దండగ అన్న వ్యవసాయాన్ని తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పండుగలా చేసి చూపారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నలను అరెస్ట్ చేయడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ సర్కార్ రైతుబంధు పథకాన్ని బంద్ చేసిందని, రైతు బీమా ఊసే లేదనని, రుణమాఫీ చేస్తామని గొప్పలు చెప్పుకుంటూ సగం మందికి కూడా చేయలేదని, ధాన్యం బోనస్‌ను బోగస్ చేసిందని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు.. 420 హామీలు అంటూ తెలంగాణ ప్రజానికాన్ని మోసం చేసిందన్నారు. ప్రజల పక్షాన నిలదీస్తే బెదిరింపులకు పాల్పడుతూ, కేసులు పెడుతూ జైళ్లకు పంపాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఫార్మాసిటీ కోసం రైతుల భూములను బలవంతంగా లాక్కునే ప్రయత్నం చేయడం, ఇవ్వని రైతులను అరెస్ట్ చేసి బేడీలు వేయడం అమానుషమన్నారు. రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అక్రమంగా అరెస్ట్ చేసిన లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అల్లుడి కంపెనీల కోసం సీఎం రేవంత్‌రెడ్డి రైతుల ఉసురు పోసుకుంటున్నాడన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా మాజీ సీఎం కేసీఆర్ రైతు సంక్షేమం కోసం సంక్షేమ పథకాలతో వారికి అండగా నిలిచారన్నారు. కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కో ఆర్డినేటర్ పులి రజనీకాంత్, కార్పొరేటర్ చెన్నం మధు, బొంగు అశోక్‌యాదవ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నయీముద్దీన్, జానకిరాములు, రవీందర్ రావు, ఎల్లావుల లలితాయాదవ్, వీపీ రెడ్డి పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రం చూపుతున్న బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు

రైతులపై కాంగ్రెస్ అమానుషం

పరకాల/నడికూడ: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై అమానుషంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మేడిపట్ల శోభన్ అన్నారు. ఫార్మాసిటీ కోసం తమ సాగు భూములు లాక్కోవడాన్ని వ్యతిరేకించిన రైతులపై కక్షపూరితంగా వ్యవహరించడంపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతులపై ప్రభుత్వ మొండి వైఖరి మార్చాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్లలో విలువైన వ్యవసాయ భూములను లాక్కునే ప్రయత్నం చేసి గిరిజనుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి దురహంకారం, దుర్బుద్ధితో వ్యవహరిస్తున్నారని, గిరిజనులపై ఆయన వైఖరిని తెలంగాణ సమాజం వ్యతిరేకిస్తుందన్నారు. అనారోగ్యంతో ఉన్న రైతన్నను సంకెళ్లతో ఆస్పత్రికి తీసుకెళ్లడం రాష్ట్రంలో కాంగ్రెస్ నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. లగచర్ల రైతులపై కేసులు వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, నాయకులు బండి సారంగపాణి, రేగూరి విజయపాల్‌రెడ్డి, చందుపట్ల తిరుపతిరెడ్డి, ఆముదాలపల్లి అశోక్, దామెర మొగిలి, శనిగరపు నవీన్, అడప రాము, గందె వెంకటేశ్వర్లు, దుంపేటి నాగరాజు, గొర్రె రాజు, బొట్ల నరేష్, గంట కళావతి, సుజయ్ రానా, కరుణాకర్, రాజు, చిరంజీవి, సుభాశ్ పాల్గొన్నారు. కాగా, నడికూడ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. లగచర్ల ఘటనలో రైతులకు అండగా ఉంటామని వారు అన్నారు. కేసీఆర్ పాలనలో రైతు సంక్షేమానికి కృషి చేశారని తెలిపారు.

రైతులపై అక్రమ కేసులను ఎత్తివేయాలి

ఆత్మకూరు: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు మంగళవారం పార్టీ మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి అధ్యక్షతన మండలంలోని వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గూడెప్పాడ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు. లగచర్లలో గిరిజన రైతులపై అక్రమ కేసులు పెట్టి, థర్డ్ డిగ్రీ ప్రయోగించి, జైల్‌లో నిర్బంధించి, చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, ఆత్మకూరు టౌన్ అధ్యక్షుడు పాపని రవీందర్, మాజీ వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ నత్తి తేజా కుమారీ సుధాకర్, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి అర్షం మధుకర్, బీఆర్ఎస్ నాయకులు పెరుమాండ్ల భిక్షపతి, దయ్యాల రమేశ్, మాజీ సర్పంచ్‌లు సావురే కమలా రాజేశ్వర్‌రావు, మచ్చిక యాదగిరి, రంపీసా మనోహర్, మాజీ ఉపసర్పంచ్ రేవూరి సంపత్‌రెడ్డి, ఎండీ అంకూస్, శీలం శెట్టిసుమన్, కొమ్ము కుమారస్వామి, శీలం సాంబయ్య, మెంతుల నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

రైతులను వెంటనే విడుదల చేయాలి

కమలాపూర్: బీఆర్ఎస్ నాయకులు మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతుల నుంచి దౌర్జన్యంగా భూసేకరణ చేపట్టడంతో తిరగబడ్డారని, భూములు ఇవ్వబోమన్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వారిని జైల్లో పెట్టి ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. రైతులను వెంటనే జైలు నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు తక్కళ్లపల్లి సత్యనారాయణరావు, మారపల్లి నవీన్‌కుమార్, శనిగరపు సమ్మయ్య, మాట్ల వెంకటేశ్వర్లు, కట్కూరి తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి ఉన్నారు.

అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి

దామెర: లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి, జైలు నుంచి విడుదల చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గండు రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు డిమాండ్ చేశారు. యంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు బేడీలు వేయడం, అక్రమంగా కేసులు బనాయించడం సిగ్గుచేటని అన్నారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు పోలం కృపాకర్‌రెడ్డి, పున్నం సంపత్, గరిగె కృష్ణమూర్తి, దాడి మల్లయ్య, దుబాసి అనీల్, బత్తిని రాజు, వేల్పుల ప్రసాద్, గడ్డం సదానందం, సొనబోయిన కిషోర్, ఎడ్లగోపాల్, నక్క రాజేందర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌వీ నేతల వినతి

శాయంపేట: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మండల కేంద్రంలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించడంపై నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. రైతన్నలపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేసి, వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు అరికెళ్ల వీరయ్య, పార్టీ మండల నాయకులు కుతాటి రమేశ్, బీఆర్ఎస్ యువజన జిల్లా నాయకులు పెద్ది రెడ్డి కృష్ణారెడ్డి, మండల నాయకులు నమిత బాజీ అశోక్, అర్జల ఆదిరెడ్డి, రియాజ్ పాల్గొన్నారు.

రైతులకు సంకెళ్లు వేయడం సిగ్గుచేటు

హసన్‌పర్తి: లగచర్ల రైతులకు సంకెళ్లు వేయడం సిగ్గుచేటు అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి రజనీకుమార్ మండిపడ్డారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి, జైలు నుంచి విడుదల చేయాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటు కోసమంటూ రైతుల నుంచి బలవంతంగా భూములు లాక్కోవాలని చూసిన సీఎం రేవంత్‌రెడ్డి లగచర్ల రైతులపై కేసులుపెట్టి జైలుకు పంపడం సరికాదన్నారు. బీఆర్ఎస్ 66వ డివిజన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్, చంద్రమోహన్, రాజునాయక్, యుగేందర్ పాల్గొన్నారు.

ఆత్మకూరు: గూడెప్పాడ్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

దామెర: దామెరలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పరకాల: అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకుల నిరసన

నడికూడ: మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

శాయంపేట : అంబేద్కర్ విగ్రహానికి నాయకుల వినతి

కమలాపూర్: అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకుల వినతి

హసన్‌పర్తి: అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నేడు విద్యుత్ అంతరాయం

హనుమకొండ, డిసెంబర్ 17: పలు ప్రాంతాల్లో బుధవారం అభివృద్ధి పనుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని హనుమకొండ టౌన్ ఆపరేషన్ డీఈ జి.సాంబరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వడ్డెపల్లి సబ్‌స్టేషన్ పరిధి డాక్టర్స్ కాలనీ ఫీడర్‌లో ఉదయం 9గంటల నుంచి 10.30గంటల వరకు ప్రశాంత్‌నగర్, డాక్టర్స్ కాలనీ, వెస్ట్‌సిటీ సబ్‌స్టేషన్ పరిధిలోని బాపూజీనగర్ ఫీడర్‌లో ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు బాపూజీనగర్, వెస్ట్‌సిటీ, బూడిదగడ్డ, ఏఎన్ రెడ్డి నగర్, డీజిల్ కాలనీ, శాంతినగర్, జూబ్లీమార్కెట్, సెయింట్ ఆన్స్ స్కూల్ ఏరియా, ఇంపీరియల్ కాలనీ, శాయంపేట సబ్‌స్టేషన్ పరిధిలోని బాసిత్‌నగర్ ఫీడర్‌లో ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు లోటస్ కాలనీ, మైత్రీవనం కాలనీ, విల్లాస్, ప్రకాశ్‌రెడ్డిపేట, జూలైవాడ, గణేశ్‌నగర్ ఏరియాల్లో విద్యుత్తు నిలిపివేయనున్నట్లు వివరించారు.

నేడు, రేపు తాగునీటి సరఫరా బంద్

వరంగల్, డిసెంబర్ 17 : అండర్ రైల్వేగేట్ పరిధిలో బుధ, గురువారాల్లో తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ధర్మసాగర్ 60 ఎంఎల్‌డీ నిర్వహణ పనుల నేపథ్యంలో రెండు రోజులు తాగునీటి సరఫరా బంద్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. రిజర్వాయర్ పరిధిలోని రాంపూర్, మడికొండ, కడిపికొండ, భట్టుపల్లి, కరీమాబాద్, ఉర్సు, శంభునిపేట, శివనగర్, రంగశాయిపేట, ఖిలావరంగల్, శివనగర్, మామునూరు, నాయుడు పెట్రోల్‌పంప్, తిమ్మాపూర్, నక్కలపల్లి, రాంగోపాల్‌పూర్, సింగారం, దూపకుంట, వసంతపూర్ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా నిలిపేస్తున్నామని వివరించారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

హనుమకొండ, డిసెంబర్ 17: గోపాల్‌పూర్ సబ్‌స్టేషన్ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల సదస్సు (లోకల్ కోర్టు) నిర్వహించనున్నట్లు టీజీఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్‌పర్సన్ ఎన్‌వీ వేణుగోపాలచారి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సమస్యలపై బుధవారం ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు.

ఏకశిల స్కూల్ తనిఖీ

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 17: కేయూ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కేయూ ఇన్‌చార్జి ఆరేగంటి నాగరాజుగౌడ్ ఫిర్యాదు మేరకు కేయూ మొదటి గేటు సమీపంలోని ఏకశిలా స్కూల్‌ను మంగళవారం హనుమకొండ ఎంఈవో నెహ్రూ తనిఖీ చేశారు. పాఠశాల అనుమతి డాక్యుమెంట్స్‌ను పరిశీలించారు. పర్మిషన్ ఉందని, మౌలిక సదుపాయాలు లేవని, అయినప్పటికీ గత అధికారులు ఏవిధంగా పర్మిషన్ ఇచ్చారో ఉన్నతాధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్రీడా ప్రాంగణం, ఫైర్ సేఫ్టీ, పార్కింగ్ స్థలం తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. బీసీ విద్యార్థి సంఘం కేయూ అధ్యక్షుడు సుదగాని మధుగౌడ్, శ్రీసాయి, తిరుపతి, కాశీ, రాజ్‌కుమార్, నవీన్, సురేష్ పాల్గొన్నారు.

రైల్వే రిటైర్డ్ కార్మికులకు అండగా ఉంటా : దాస్యం

కాజీపేట, డిసెంబర్ 17: రైల్వే రిటైర్డ్ కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలోని రైల్వే కమ్యూనిటీ హాల్‌లో ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వే ఫెడరేషన్ (ఏఐఆర్ఆర్ఎఫ్) ఆధ్వర్యంలో 42వ దక్షిణమధ్య రైల్వే పెన్షనర్స్ డే కార్యక్రమం కందుల సంగమయ్య అధ్యక్షతన మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా దాస్యం హాజరై మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని దన్నారు. విశ్రాంత ఉద్యోగులు ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తూ ధైర్యంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం వినయ్‌భాస్కర్‌ను రైల్వే రిటైర్డ్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. అంతకు ముందు 80 ఏండ్లు నిండిన పలువురు రైల్వే విశ్రాంత కార్మికులను సత్కరించారు. కార్యక్రమంలో 62, 47 వ డివిజన్ కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, సంకు నర్సింగరావు, ఏఐఆర్ఆర్ఎఫ్ జోనల్ ప్రధాన కార్యదర్శి పీ యుగేంధర్, అసిస్టెంట్ కార్యదర్శులు సుధాకర్, సీహెచ్ కొమ్మాలు, డివిజన్ అధ్యక్షులు జీఎన్ బాబురావు, కార్యదర్శి పీవీ రావు, గోపాల్‌నాయక్, కేవీ రావు, ఐలయ్య, లింగమూర్తి, జహంగీర్, రాములు, వీరస్వామి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

క్రిస్మస్ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

వరంగల్, డిసెంబర్ 17 : క్రిస్మస్ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం కార్పొరేషన్‌లో కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడేతో కలిసి ఆమె క్రిస్మస్ వేడుకలు, అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలోని 105 చర్చీలను విద్యుద్దీపాలతో అలంకరించాలన్నారు. పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్‌వో రాజారెడ్డి, బయాలజిస్ట్ మాధవరెడ్డి, హార్టికల్చర్ అధికారి రమేశ్, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఎంహెచ్‌వో రాజేష్, ఈఈలు మహేందర్, సంతోష్‌బాబు, శ్రీనివాస్, జేఎవో సరిత పాల్గొన్నారు.

కల్వర్ట్ పనులు వేగంగా పూర్తి చేయాలి

కల్వర్ట్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అన్నారు. హనుమకొండలో స్మార్ట్‌సిటీ నిధులతో జవహర్‌నగర్, రాజాజీనగర్, పెద్దమ్మగడ్డలో నిర్మిస్తున్న కల్వర్టుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, ఈఈ సంతోష్ బాబు, డీఈ రవికిరణ్, ఏఈ సతీష్, స్మార్ట్‌సిటీ పీఎంఈ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

కమిషనర్‌తో సమీక్షిస్తున్న మేయర్ సుధారాణి

కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

హనుమకొండ, డిసెంబర్ 17: తమ సమస